## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- కార్పొరేటర్ సబితాకిశోర్



వెంకటాపురం డివిజన్ సత్యసాయి కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, అక్టోబర్ 4: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. బుధవారం సత్యసాయి కాలనీలో రూ. 40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. డివిజన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అధికారులతో సర్వే చేయించి అవసరమైన కాలనీల్లో సీసీ రోడ్లు వేయిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈఈ కార్తిక్, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, అనిల్‌కిశోర్, నరసన్న, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి..

మల్కాజిగిరి, అక్టోబర్ 4: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. బుధవారం అల్వాల్‌లో బీఆర్‌ఎస్ నాయకులతో కార్పొరేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలు ఆర్థికంగా ఎదగడానికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నెలనెలా పింఛన్లు అందజేస్తున్నారని పేర్కొన్నారు. దళితబంధు పథకం కింద నియోజకవర్గానికి 100 యూనిట్ల చొప్పున ఒక్కొక్కరికీ రూ. 10లక్షల ఆర్థిక సాయం అందిస్తూ అండగా ఉంటున్నదని ఆమె అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు అనిల్‌కిశోర్, అనంతుల సంతోష్, ప్రభాకర్, మోసిన్, సుదేశ్, ముత్యాలు, పెంటన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోర్సులకు దరఖాస్తులు



సెట్విన్ జేజేనగర్ ఇన్‌చార్జి బి. చంద్రకళ

నేరేడ్‌మెట్, అక్టోబర్ 4 : నేరేడ్‌మెట్ డివిజన్ జేజే నగర్‌లోని సెట్విన్ సెంటర్‌లో పలు ఉపాధి కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి బి. చంద్రకళ తెలిపారు. బుధవారం ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, అకౌంటింగ్ ప్యాకేజీ, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు, గృహిణులకు శిక్షణ ఇస్తామని, అర్హులు ఈనెల 30 వరకు దరఖాస్తులు అందజేశాయాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9030358359 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# పండుగలను ప్రభుత్వం నిర్వహించడం హర్షణీయం

- మల్కాజిగిరి నియోజకవర్గంలో 87,782 వేల బతుకమ్మ చీరల పంపిణీ



అల్వాల్ డివిజన్ లోతుకుంటలో బతుకమ్మ చీరలను మహిళలకు అందజేసిన కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి



వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్‌లో బతుకమ్మ చీరలను అందజేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్/అక్టోబర్ 4: అన్ని పండుగలను ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని సర్వత్రా హర్షం ప్రకటిస్తున్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మల్కాజిగిరి నియోజకవర్గంలో 87,782 మంది మహిళలకు చీరలను పంపిణీ చేపట్టారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో 44 సెంటర్ల ద్వారా 53,782 బతుకమ్మ చీరలు, అల్వాల్ సర్కిల్‌లో 16సెంటర్ల ద్వారా 34వేల చీరలను అందజేస్తున్నారు. బుధవారం బతుకమ్మ చీరెలను మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లలో కార్పొరేటర్లు, అధికారులు అందజేశారు. లబ్ధిదారులు ఫూల్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, లేదంటే ప్రభుత్వం గుర్తించిన కార్డుల జిరాక్స్ పత్రాలను వెంట తీసుకురావాలని అధికారులు కోరుతున్నారు. కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల పండుగలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహిస్తాం : కార్పొరేటర్లు

బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పలువురు కార్పొరేటర్లు తెలిపారు. బుధవారం అల్వాల్ డివిజన్ లోతుకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్‌లో చీరెలను కార్పొరేటర్ సబితాకిశోర్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలోనే ప్రజా సంక్షేమం వెల్లివిరుస్తున్నదని అన్నారు. బతుకమ్మ, బోనాలు, క్రిస్మస్, రంజాన్ పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌కిశోర్, జ్యోతి, నిర్మలారెడ్డి, కరుణానిధి, ప్రేమ్‌కుమార్, అరవింద్, రాజేశ్, చంద్రశేఖర్, వీఎన్ రాజు, మహేందర్, స్వామి, సంతోష్, మోసిన్, ప్రభాకర్, లక్ష్మి, రాణి పాల్గొన్నారు.

### నేరేడ్‌మెట్‌లో...

తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తున్నదని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని జేజెనగర్, తాళ్లబస్తీలో బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రపంచానికి చాటిన ఘనత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పింఛన్లు అందిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, శివ, మహేశ్, రాజేశ్, రాజు, సాయిగౌడ్, నారాయణరెడ్డి, శ్యామ్, పాపిరెడ్డి, నవీన్, కిశోర్, అవినాశ్, గోపి, రాజు, కృష్ణ, శోభ, రమాదేవి, ప్రమీల, ప్రమీల, ఆర్తి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### వినాయకనగర్‌లో..

వినాయకనగర్ డివిజన్ దీన్‌దయాళ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం మహిళలకు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం..



మల్లికార్జుననగర్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న కార్పొరేటర్ సునీతారాముయాదవ్, పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు

గౌతంనగర్, అక్టోబర్4 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం జరిగిందని కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధి మల్లికార్జుననగర్ కమ్యూనిటీహాల్, గోపాల్ నగర్ కమ్యూనిటీహాల్‌లో కార్పొరేటర్ మహిళ లకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం జరిగిందని అధికారికంగా పండుగలను జరుపుకున్నారని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్, కార్యకర్తలు, జీహెచ్‌ఎంసీ సర్కిల్ సీఈఓ వెంకన్న, సిబ్బంది, పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL

I.A.No. 1818 of 2022
IN
O.S.No.123 of 2016

Between:
Ganga Vijaya Kumar ...Petitioner/Plaintiff
AND
Ganga Ramulu & Others ...Respondents/Defendants
Smt Bhavani & others ...Respondents/proposed Defendants No.25 to 27

NOTICE

To
1. Ganga Srikanth, S/o Ganga Ramchander, Aged about 32 Years, Occ: Business, R/o Flat 103, Shivam 2, Sapatagiri Colony, Neredmet, Medchal Malkajgiri District ... Respondent No.28

Please take notice that the above named Petitioner filed the above said I.A.No.1818 of 2022 in O.S. No.123 of 2016 on the file of Hon'ble Prl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal to bring you as LR's of the deceased defendant No.12 namely Ganga Ramchander, in the above said suit proceedings, and the said application is posted on 12-10-2023 at 10.30 A.M. for your appearance and objections if any. Therefore, you are hereby requested to appear in the above said I.A.No.1818 of 2022 in O.S. No.123 of 2016 on the file of Hon'ble Prl. Senior civil judge, Medchal-Malkajgiri District at Medchal proceedings either in person or through an advocate on 12-10-2023 at 10.30 A.M., before the above Hon'ble Court for your appearance and answers if any, otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //

Sd/- MATHI CHANDRASEKHAR
Advocate
#5-270/2, Chandra Nagar
Chintal, Hyderabad-500034
Cell: 9393804880
Counsel for the Petitioner/Plaintiff

## వృద్ధుడు అదృశ్యం

జీడిమెట్ల, అక్టోబర్ 4 : బయటకు వెళ్లిన వృద్ధుడు కనిపించకుండా పోయిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా ముది నేపల్లికి చెందిన దొండ బత్తిన యేసుబాబు (65) ఈ నెల 2న ఐడీఏ జీడిమెట్ల రామిరెడ్డినగర్‌లోని అల్లుడు పరశురామ్ ఇంటికి వచ్చాడు. 3న బయటకు వెళ్లి వస్తానని చెప్పిన యేసుబాబు తిరిగి రాలేదు. బుధవారం పరుశరామ్ జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నేరేడ్‌మెట్ పరిధిలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి



దీన్‌దయాళ్‌నగర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

## నేడు అల్వాల్‌లో బీఆర్‌ఎస్ ర్యాలీ

మల్కాజిగిరి, అక్టోబర్ 4: అల్వాల్‌లో గురువారం బీఆర్‌ఎస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించనున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించనున్నారు. ఉదయం 9 గంటలకు అల్వాల్ మెయిన్ రోడ్డు నుంచి ఓల్డ్ అల్వాల్ ఐజీ చౌరస్తా వరకు ర్యాలీ జరుగనుంది. ర్యాలీలో మంత్రి మల్లారెడ్డితో పాటు కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొననున్నారు. బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు.

## నేడు విద్యుత్ మరమ్మతులు

మల్కాజిగిరి, అక్టోబర్ 4: ఆఫీసర్స్ కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో కొత్తగా విద్యుత్ వైర్లు వేస్తున్న కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫీసర్స్ కాలనీ 11కేవీ పరిధిలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు వాజ్‌పేయినగర్, కాకతీయ నగర్, సమతానగర్, హిల్‌కాలనీలో, కాకతీయ నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు కాకతీయనగర్, గీతానగర్, వెంకటేశ్వరనగర్, సమతానగర్‌ల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.